# పీఎఫ్ డబ్బులు ఇవ్వడంలేదు!

నేను ఒక సంస్థలో ఒప్పంద ఉద్యోగినిగా పనిచేశా. గతేడాది జులైలో ఆ ఒప్పందం ముగిసింది. అదే ఏడాది ఆగస్టులో పీఎఫ్ డబ్బుల కోసం దరఖాస్తు చేసుకున్నా. ఇప్పటికీ నాకు ఆ డబ్బులు ఇవ్వలేదు. అన్ని రకాల ధ్రువపత్రాలు సమర్పించా. డబ్బులు అడిగితే కొన్ని ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పుడు నేనేం చేయాలి?

- ఓ సోదరి

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org




ఉద్యోగ విరమణ తరువాత భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈపీఎఫ్‌లో డబ్బులు మదుపు చేస్తారు. ఎప్పుడైనా అత్యవసరం వచ్చినప్పుడు మాత్రమే వీటిని తీసుకునే వెసులుబాటు ఉంటుంది. ఇందులో మీ వేతనం నుంచి 12శాతం జమ చేస్తే... ఈ మొత్తానికి సమానంగా కంపెనీ కూడా జమ చేస్తుంది. దీనికి 8.65 శాతం వడ్డీ ఉంటుంది. ఆ తరువాత మీరు మరో ఉద్యోగంలో చేరే అవకాశం ఉంటే దాన్ని ఉపసంహరించకోవడమే మంచిది. ఉద్యోగం మానేసి రెండు నెలలు నిరుద్యోగిగా ఉన్నా పీఎఫ్ డబ్బులు తీసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. ఇప్పటికీ మీ డబ్బులు రాలేదంటున్నారు కాబట్టి ఓ పనిచేయండి. ఆఫీషియల్ గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేసిన పత్రం తీసుకోండి. దాంతోపాటు పీఎఫ్ఐఆర్‌డీఏ వెబ్‌సైట్ నుంచి ఫారం డౌన్‌లోడ్ చేసుకుని దాన్ని నింపండి. ఈ రెండింటినీ మీ దగ్గర్లోని పీఎఫ్ ఆఫీసులో సమర్పిస్తే సరిపోతుంది. అలాగే మీ ఈపీఎఫ్ అకౌంట్ యూనివర్సల్ అకౌంట్ నంబర్‌కు లింక్ అయిందో లేదో సరి చూసుకోవాలి. దీనికి లింక్ అవడం వల్ల మీరు ఎన్ని కార్యాలయాలు మారినా మళ్లీ ఈపీఎఫ్ అకౌంట్ తెరుస్తారు. మీరు డబ్బులు ఉపసంహరించుకోవాలంటే నేరుగా లేదా ఆన్‌లైన్ ద్వారా ప్రయత్నించొచ్చు. ఈపీఎఫ్ఐ వెబ్‌సైట్‌కు వెళ్తే అక్కడ కంపోజిట్ క్లెయిమ్ ఫారం ఉంటుంది. దాన్నుంచి ఫారం డౌన్‌లోడ్ చేసుకొని కావాల్సిన వివరాలు పొందుపరిచి దరఖాస్తు చేసుకోవాలి. ఇలా కాకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలంటే యూఏఎన్ నంబర్‌కు బ్యాంకు వివరాలు, ఆధార్, పాన్ నంబరు లింక్ చేయాలి. మీకు ఈపీఎఫ్‌ను తీసుకోవడంలో ఇబ్బందులు వస్తున్నాయంటే వారికి సరైన కారణం చెప్పారా లేదా అనేది చూసుకోండి. మీరు మరేదైనా ఉద్యోగంలో చేరితే యూఏఎన్ సంఖ్య తీసుకోవడం మర్చిపోకండి.

మీ ప్రశ్నలు vasufin@eenadu.net కు పంపించగలరు.